


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 20, అక్టోబర్ 2024 8 పేజీలు

# హైడ్రా ఓ పెద్ద డ్రామా..





వివరాలు 2లో..

- తెలంగాణ ప్రజలను మోసం చేసిన "స్కాంగ్రెస్" కు నూకలు చెల్లినట్లే
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం
- పార్టీని వీడిన వారు ఇక పక్కకే
- నికార్సైన కార్యకర్తకి పెద్దపీట
- పార్టీ కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- మాజీ మంత్రి పువ్వాడ ,మాజీ ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలకు తీర్చలేని హామీలు ఇచ్చి మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రస్తుతం చేపడుతున్న హైడ్రో పెద్ద డ్రామా అని అందుకే కాంగ్రెస్కు బదులు "స్కాం గ్రెస్" గా అవతారం ఎత్తి తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో గులాబీ జెండా ఎగరవేయడం తధ్యమని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



## గౌడన్నలకు అభయ"హస్తం" అందించడమే కాంగ్రెస్ ధ్యేయం

కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ

పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రఘురాం రెడ్డి

2లో

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో చేతి వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న గౌడ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివేళలా అండదండగా ఉంటుందని మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ రామ సహాయం రఘురాంరెడ్డిలు స్పష్టం చేశారు.

## ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు మరియు మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల



7లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఉన్నతాధికారి




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ : సూర్య పత్రికలో ప్రచురింపబడిన కథనానికి స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి. డాక్టర్ సుబ్బారావు

తిరుమలాయపాలెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ అధికారి. డాక్టర్ సుబ్బారావు తనిఖీ చేశారు ఆస్పత్రిలోని పలు దస్త్రాలను పరిశీలించి అనంతరం ఆసుపత్రిలో నిలువచేసిన మందులను పరిశీలించి రోగులకు ఎటువంటి చికిత్స అందిస్తున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు ఆస్పత్రి కావాల్సిన కనీస అవసరాలను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తెప్పించే ఏర్పాటు చేస్తానని సూచించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని డాక్టర్లు మరియు ఏఎన్ఎంలు మధ్య ఉన్న మనస్పార్థాలను ఒక్కొక్కరిని విడిగాడికి తెలుసుకొని అందరూ ఒక కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు



## ఇల్లందులో విలేకరిపై దాడి అమానుషం

దాడిని ఖండించిన పాత్రికేయ సంఘాలు, పాత్రికేయులు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి వినతి పత్రం అందజేత


మాట్లాడుతున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి షఫీ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి సుదర్శన్ పై దుండగులు మారనాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు.

8లో

# హైడ్రా ఓ పెద్ద డ్రామా..






మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని 6 గ్యారంటీ పథకాలతో మభ్యపెడుతూ వస్తుందని, 10 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని వీడి సరికొత్త మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే స్కామ్ లు సెటిల్మెంట్లకే పరిమితమైందని వారు ఆరోపించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, పార్టీ అధిష్టానం అందుకు భిన్నంగా ఆలోచిస్తుందని, పార్టీకి నమ్మక ద్రోహం చేసి ఇతర పార్టీలో చేరిన వారిని ఇక పై ఆహ్వానించేది లేదని స్పష్టం చేసారు. పార్టీ వీడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకుండా పక్కన పెడతామని, పార్టీకి కొత్త రక్తం కావాలని గులాబీ జెండాని గుండెల్లో నిలుపుకొని జండా ఎజెండాగా పనిచేసే కార్యకర్తనే గుర్తిస్తామని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. 10 లక్షల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వమే భర్తీ చేసిందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దౌర్జన్యాలకు కేరాఫ్ గా మారిన కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించే విద్యార్థుల పై లాఠీచార్జి చేయటం అమనుష్యమని, చదువుకున్న యువత ఆలోచిస్తుందన్నారు. రైతులను మోసం చేసిన దగా కాంగ్రెస్ పార్టీ రైతుబంధును కాలయాపన చేస్తూ అమలు చేయలేని పరిస్థితిలో ఉందన్నారు.

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం.. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి గల కారణాలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలందరినీ ఏకం చేసి నికార్సైన కార్యకర్తలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆ కమిటీలతో పాటు మండలాల వారిగా బిఆర్ఎస్ సమీక్ష సమావేశాలు నిర్వహించి రూపొందించిన ప్రణాళికలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలని అధికారంలోకి రానున్నది గులాబీ దళమేనని జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలిరావడం చూస్తే బిఆర్ఎస్ నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు స్పష్టత లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కంటే గులాబీ పార్టీ నయమని ఇప్పటికే ప్రజల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో జిల్లాల వారిగా ఉన్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని దిశ నిర్దేశించారు. ప్రజల సంక్షేమాన్ని వదిలేసి హైడ్రా పేరుతో కూల్చివేతలు చేస్తూ ప్రజలకు అనేక విధాలుగా నష్టాన్ని కలిగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గో బ్యాక్ అంటూ ప్రజలు గర్జించక ముందే మూట ముల్లె సర్దుకోవడం మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, ఇల్లందు,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నలకు అభయ"హస్తం" అందించడమే కాంగ్రెస్ ధ్యేయం





మొదటి పేజీ తరువాయి

శనివారం ఇల్లందు క్రాస్ రోడ్ లోగల సింగరేణి గెస్ట్ హౌస్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గౌడ్ అన్నలకు రక్షణ కవచాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ్ కులస్తులకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ కులస్తులకు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వల్ల చాలామంది మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గౌడ్ కులస్తుల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించి వారికోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించదన్నారు. గౌడ్ కులస్తుల కులదైవమయిన కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. గౌడ వృత్తిని నమ్ముకుని జీవించే ప్రతి ఒక్కరికి తెలంగాణ వ్యాప్తంగా కిట్లను అందజేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా గీత కార్మికులకు దశలవారిగా శిక్షణ ఇచ్చి, అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా...? లేదా...? చూడాలని,ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలు కంపెనీ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాలలోని ఖమ్మం, భద్రాచలం పరిధిలో 83 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేపడుతున్నామన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసం ప్రభుత్వం రూ. 12వేలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావులతో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి ఇందిర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉన్న మహిళలకు దసరా చీరలు ఇవ్వాలి



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** – రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం దసరా చీరలను అందజేయాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నా రు. దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు మహిళలకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ చీరలు ఇవ్వకపోవడం వల్ల శోచనీయమని ఆయన అన్నారు.వాస్తవానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదేదో ఇచ్చిందో మహిళలకు కట్టుకునే పరిస్థితి లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చే చీరలు డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న ఈవోలు ద్వారా వస్తున్న ప్రభుత్వం ఇది సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాప్ వద్ద అందరికీ ఇచ్చారని, గ్రూపులో లేనివారికి ఉన్నవారికి అందరికీ అందే విధంగా చీరలు ఇచ్చారని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం కొంతమందికే డ్వాక్రా గ్రూపులకే పరిమితం చేయటం అనేది సరైనది కాదని,మిగతా గ్రూపుల్లో లేనివారి అందరికీ కూడా చీరలు అందించాల్సిన అవసరం బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఆయన అన్నారు. నాణ్యతమైనవి చీరలు ఇస్తే బాగుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె ఆబిదా, బురం పుల్లమ్మ, బత్తుల వెంకట నరసమ్మ, సరోజన, వరలక్ష్మి, సీతమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.ద

# వైభవంగా బాలాజీ కల్యాణం..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, , పుష్పర్చిన, అష్టోత్తరం, గోత్రనామార్చిన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, భువనపాలెం గ్రామస్తులు. చింతల శ్రీనివాస్ – మహాలక్ష్మి దంపతులు, ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదా వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేయించుకోండి..

### మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**– మండలంలోని ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో ఆన్లైన్ నమోదు చేయించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలియజేశారు. శనివారం ఎర్రగుంట లోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆన్లైన్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓటర్ జాబితాలో ఉపాధ్యాయులు ఫారం 19 తో పాటుగా ఒక పాస్ ఫోటో, సర్వీస్ సర్టిఫికెట్ తీసుకొని వచ్చి నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 20, అక్టోబర్ 2024

# చిరు వ్యాపారస్తులకు పునరావాసం కల్పించాలి

**భూసేకరణ చేపట్టాలి..**

**సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి**

**భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐఎం బృందం..**




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):** భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి,రాహుల్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కె,దామోదర్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాసరావు, దేవస్థానం ఈవో రమాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు హాజరైయ్యారు. భద్రాచలం పట్టణంలోని రామాలయం మాడవీధుల అభివృద్ధిపై రామాలయం పరిసర ప్రాంతాలలో దశాబ్దాల కాలం నాటి నుండి నివసిస్తు చిరువ్యాపారాలు చేసుకుంటు జీవిస్తున్న ప్రజలకు అందించవలసిన ప్యాకేజీ పలు వంశాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన గ్రామసభ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విభజన తర్వాత నుండి భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని రామాలయం అభివృద్ధి జరిగితేనే భద్రాచలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. భద్రాచలం రామాలయం అభివృద్ధి పేరుతో చుట్టూ ప్రాంతాల నివసిస్తూ బొమ్మలకొట్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులు ,పొట్ట కొట్ట వద్దని వారికి ప్రత్యామ్నాయం వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలని భూమి ఇచ్చి నష్టపోయిన గృహాలకు,వ్యాపార సముదాయాలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి వారికి పక్కా గృహాలు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాలయం అభివృద్ధిచేపట్టే ముందు దేవాలయం చుట్టూ ప్రాంతాల లో నివసిస్తున్న ప్రజల భవిష్యత్తును ప్రభుత్వం ఆలోచించాలని, అదేవిధంగా పట్టణంలోని ఏఎంసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పైన ,డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, స్థానికంగా అనేక కాలనీలో రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని విద్యుత్ స్తంభాలుసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ పీవో భద్రాచలం గ్రామపంచాయతీ ఇన్చార్జి ప్రత్యేక అధికారి బి, రాహుల్‌కు పలు సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం గోదావరి స్థానాలు రేవు వద్ద నలుగురు మునిగిపోతుండగా అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్ తమ ప్రాణాలు లెక్కచేయకుండా లక్ష్మణ్ అనే వ్యక్తి వారిని కాపాడార ని దీనికి ప్రధాన కారణం అక్కడ స్విమ్మర్స్ లేకపోవడం సరైనటువంటి భద్రతా చర్యలు చేపట్టక పోవటం వలన అనేక సంఘటనలు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. అనేకమంది యాత్రికులు చనిపోతున్నారని దీనిపై వెంటనే దేవస్థానం అధికారులు భద్రత చర్యలు చేపట్టి వెంటనే స్విన్నర్స్‌ని, బోట్లను నియమించడానికి కృషి చేయాలని అందించిన వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, రత్నం,ఆది, గంగా, సుధా, సీత, రాము, వాసు, స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటిడిఏ పిఓరాహుల్ శనివారం విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే, ఐటీడీఏ పిఓని శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థుల కొరకు అనేక రంగాలలో ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారని విద్యార్థులు మెరుగైన విద్యను పొంది ఉద్యోగాలు సాధించి దేశానికి రాష్ట్రానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉన్నారని ఈ ప్రాంతంలో నే తాను చదువుకుని ఎమ్మెల్యే అయ్యానని, చదువుకునే సమయంలో ఎన్నో కష్టాలు,భాధలు చూశానని, ఈ కాలేజీలు తన హయాంలో తెచ్చానని గుర్తు చేసారు. విద్యార్థులు లక్ష్యాలు పెట్టుకోని ముందుకెళ్లాలని, చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని కాలేజీలో లోఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే వాటిని నెరవేర్చేందుకు తాను కృషి చేస్తానని తెలియజేశారు. పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ పలు సమస్యలు పాలిటెక్నిక్ కాలేజీ హాల్ కి సైడు గోడ హాల్ కి ఫ్యాన్ లు , పాలిటెక్నిక్ కాలేజీకి సిసి రోడ్డు కోరగా తక్షణమే సాంక్షన్ చేసిన ఎమ్మెల్యేకు కాలేజీ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పిఒ డేవిడ్ రాజు, తాసిల్దార్ రాఘవరెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్. నాగముణి నాయక్. నాగేశ్వరరావు చారి, ఎండిఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతాయిగూడెం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం





గ్రామస్తులకు డ్రైడే పై అవగాహన కల్పించిన డాక్టర్ ప్రియాంక

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** సీతాయిగూడెం గ్రామంలో ఎర్రగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి డ్రైడే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, కలరా, వంటి జ్వరాలు వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా దోమల లార్వా మురుగునీరు నిల్వ ఉండటం వల్ల, ఇళ్ళలో తాగి పడేసిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, కూలర్లు, వంటి వాటిలో నీళ్లు నిలువ ఉండటం వల్ల లార్వా వృద్ధి చెంది దోమలు పెరుగుతాయన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు దరిచేరవన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు నిర్వహించి. ఆసుపత్రిలోనే సాధారణ కాన్పులు చేస్తామన్నారు. మహిళల కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం అలాగే ప్రతి గురువారం అమ్మకోసం ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. దీని ద్వారా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్, పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి హారిక, ఆరోగ్య కార్యకర్తలు నాగజ్యోతి, భవాని, ఆశా కార్యకర్తలు నారాయణమ్మ, పద్మ, వెంకటలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** భారతీయ జనతా పార్టీ కి నూతన కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఇల్లందులో విజయవంతంగా నిర్వహించారు. కొత్త బస్టాండ్ రోడ్డు, ఆమ్ బజార్ లలో జిల్లా పార్టీ మాజీ కన్వీనర్ నార్ల సోమ సుందర్ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సభ్యులను చేర్పించారు. కులమతాలకు అతీతంగా ప్రధానమంత్రి మోడీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. భారత్ ఐదవ అగ్రగామి ఆర్థిక దేశంగా ఎదిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గోపికృష్ణ సంతు శివం, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

# మాలల పాదయాత్రకు వేలాదిగా మాలలు తరలి రండి

**భద్రాచలం నుండి ఈనెల 25న ప్రారంభం కానున్న మాలల మహాపాదయాత్ర**

**జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు అల్లాడి**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** షెడ్యూల్డ్ కులాల విభజనకు వ్యతిరేకంగా మా లలను చైతన్య పరుస్తూ దళితుల ఐక్య తకోసం ఈనెల 25న జా తీ య ం వ వా ల మహానాడు నేతృత్వంలో రాష్ట్రఅధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాలల మహా పాదయాత్రకు వేలాదిగా మాలలు తరలి రావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు పిలుపునిచ్చారు.. శనివారం భద్రాచల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మాలల ఐక్యత సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాలల 59 ఎస్సీ ఉప కులాల అభ్యున్నతి కోసం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల సాధనకై దళితుల అభివృద్ధి కోసం, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలల రక్షన భవిష్యత్ ప్రధాన లక్ష్యంగా ఎన్నుకొని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అక్టోబర్ 25న భద్రాచలం నుండి మాలలు మహాపాదయాత్ర ప్రారంభిస్తారని, వేలాది కిలోమీటర్ల మాలల మహాపాదయాత్ర చేపట్టడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ సమావేశంలో మాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**విద్యా మండలి చైర్మన్ అమలు చేస్తామనడం తగదు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ**



**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్) -** జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయ్యాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా వంశీ మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. యూనివర్సిటిలన విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, వ్యాపార, కాషాయికరణ చేస్తుందన్నారు. ఈ విధానాంతో ప్రభుత్వం విద్య వ్యవస్థను విధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని ఆరోపించారు. కేంద్రీయ విశ్వ విద్యాలయాల్లో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆ క్రమంలోనే ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీల్లో నియమాకాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ ను కేటాయించకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా నూతన విద్యావిధానం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని కోరారు. దేశ చరిత్రను,తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందన్నారు. విభిన్న జాతులు కలిగినప్రజలు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని వంశీ హెచ్చరించారు.

## గుండాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఇల్లందు డిఎస్పి





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు డియస్పి చంద్రభాను వార్షిక తనిఖీ లలో భాగంగా శనివారం గుండాల పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్స్, నేరానికి సంభందించిన ఫైల్స్ పరిశీలించారు. ఆ తర్వాత సిబ్బందికి సంభందించిన కిట్ బాగ్స్, మెడికల్ కు సంభందించిన బుక్స్, స్మాల్ సర్వీస్ బుక్స్ పరిశీలించారు. అనంతరం సిబ్బందిని వారి సమస్యలు గురించి అడిగి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆదివాసీల అభివృద్ధికి అడ్డుకట్ట వేసే నక్సలిజంకు ఎవరు సహకరించకుండా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలిపారు. గుండాల సీఐ రవీందర్, యస్ ఐ రాజమౌళి సిబ్బంది పాల్గొన్నారు.

# రెజీనా స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎంఈఓకి వినతి పత్రం



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ లోని రెజీనా స్కూల్ లో హిందూ మతానికి చెందిన విద్యార్థులపై స్కూల్ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరు పై పాల్వంచ ఎంఈఓ కి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.పాల్వంచ పట్టణం లోని రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న హిందూ మతానికి చెందిన విద్యార్థులు వారి సాంప్రదాయం ప్రకారం వారు నమ్ముకున్న దైవానికి ప్రతి రోజు నుదుటిన కుంకుమ లేక విభూది పెట్టుకునే సాంప్రదాయం ఉంది. కానీ పాల్వంచ రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న హిందూ సాంప్రదాయం పాటించే విద్యార్థులు బొట్టు లేక విభూది పెట్టుకొని వెళ్తితే స్కూల్ ప్రిన్సిపాల్ నుదుట ఉన్న బొట్టు, విభూది ని బలవంతంగా తుడిచి వేస్తూ హిందూ దేవుళ్ళ గురించి చులకన గా మాట్లాడుతున్నారు. హిందూ మతానికి చెందిన విద్యార్థులతో బలవంతగా రోజు ఉదయం సాయంత్రం క్రైస్తవ మతానికి చెందిన ప్రార్థన చేయిస్తుంది. వేలల్లో స్కూల్ ఫీజ్ లు తీసుకొని విద్య చెప్పే రెజీనా స్కూల్ యాజమాన్యం ఒక వర్గం కు చెందిన విద్యార్థులను మతమార్పిడి చెయ్యడానికి చూస్తున్నారు. కనుక ఈ విషయం పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,కిషన్ మోర్చ మండల అధ్యక్షులు దాసరి రమేష్, నవీన్ రెడ్డి, శ్రీధర్, శ్రీను, సత్యం, రవి లు పాల్గొన్నారు.

## పని కల్పించి కుటుంబాలను ఆదుకోండి

### జి ఎం కు బొగ్గు రవాణా కార్మికుల విజ్ఞప్తి



ఇల్లందు, సూర్య, (మేజర్ న్యూస్)- ప్రైవేట్ లారీల లోడింగ్ అన్లోడింగ్ కాటా కార్మికులకు ఉపాధి కల్పించాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కు ఏఐటియుసి నాయకులు వినతి పత్రం సమర్పించారు. బొగ్గు రవాణా పనులమీద ఆధారపడి ఉన్న 75 కుటుంబాలు పనులు లేక అల్లాడిపోతున్నాయని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజారాం, ఏఐటీయూసీజిల్లాకార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐటీయూసీ అధ్యక్షులు మోజెష్, కాటవర్కర్ సీనియర్ నాయకులు ఎం సూరిబాబు, ఎం వెంకటేశ్వర్లు, జి కృష్ణ, జి గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ పిలుపునిచ్చారు. పాల్వంచ కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని జోనల్ స్థాయి క్రీడా పోటీలకు భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు హాజరై ఆటలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యతోపాటు,క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పై చదువులకు సీట్లు వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఆశ కొరియర్ కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారని ఎటువంటి చిన్న ప్రమాదాలు కూడా జరగకుండా జాగ్రత్త వహిస్తూ క్రీడలు పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి నగదు రూపంలో ప్రోత్సాహాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం మారుమూల ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించాలంటే ఆటలు ముఖ్యమని విద్యార్థుల సర్వముఖ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిడి ,పిఈటి లు కోచ్ లు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేయాలని అన్నారు. గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు వాలీబాల్ కిట్లను పంపిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పాటజోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాల నుంచి 8 క్రీడాంశాలలో 800 మంది పాల్గొనగా 240 మంది రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు ఎంపికయ్యారని టి డబ్ల్యు డిడి ఎం.మణెమ్మ తెలిపారు. ఈ ఆటలు పోటీలు నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ గారి కృషి ఎంతో ఉందని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఒ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్,అశోక్ కుమార్,అనురాధ,చంద్రమోహన్, ఎస్ ఓ గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ,పాఠశాల హెచ్.ఎం. ఎల్.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నెహ్రూ సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, వెంకన్న, మోతిలాల్, ఎస్ రామారావు, రాంబాబు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, యస్ సి సి నాగులు, క్రిష్ణ, తారాచంద్ స్థానిక పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో నష్టపోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఐ నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీమ్ డిమాండ్




అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- అశ్వారావుపేట పట్టణంలో చేస్తున్న రోడ్డు వెడల్పులో భాగంగా పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా షాప్ లు నిర్మించుకొని చిరు వ్యాపారాలు, మెకానిక్ షాప్ లు కొనసాగిస్తున్న షాప్ లను తొలగిస్తున్న నేపథ్యంలో వారికి ప్రభుత్వం అండగా నిలిచి షాప్లు కోల్పోయిన వారికి మళ్ళీ షాప్ లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలిం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేటలో ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సిస్టమ్ బాలేదనీ, గత ప్రభుత్వంలో నిధులు విడదలైనా ఎన్నికల వల్ల పనులు జరగలేదని, కొత్త ప్రభుత్వం చొరవతో పనులు పునఃప్రారంభం కావటం సంతోషించదగిన పరిణామం అన్నారు. అయితే డ్రైనేజీ వ్యవస్థను నాణ్యతతో నిర్మించటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తగుచర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు వెడల్పులో షాప్ లు కోల్పోయిన పేద ప్రజలకు అదే జీవనాధారమనీ ప్రభుత్వం వారిని ఆదుకుని, షాపులను మళ్ళీ నిర్మించుకోవడానికి స్థలాలను కేటాయించాలని సీపీఐ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, చీపుర్ల సత్యవతి, సూర్య కుమారి, రసూల్ బీ, జలాల్, అబ్బాస్, సయ్యద్ జాకీర్, చెన్నారావు, జక్కం బలరాం, విజయ్ కాంత్, చిన్ని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును అమలు చేయాలి

### కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### కెఒసిలోభారీ ర్యాలీ, ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులు కోయగూడెం ఓసిలో భారీ ర్యాలీ నిర్వహించి, కెఒసీ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కెఒసీ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గౌరవ హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 ఫిట్ 1,2,3 లలో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితుల భూమి నష్టపరిహారం,సాగు భూమి, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా జరిపిన భూసేకరణ వల్ల వందలాది మంది గిరిజనులు నష్టపోయారని అన్నారు . పదహారు సంవత్సరాలు గా చేస్తున్న న్యాయ పోరాటం లో కిష్టారం , లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండ, కొత్తతండ, జేత్యతండ గిరిజన నిర్వాసితులే గెలిచారని , వెంటనే నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, సింగరేణి అధికారులు సమస్య పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు, కదుదుల వీరన్న, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ కోటేశ్వరరావు, సమ్మయ్య, చుక్కమ్మ, బోడ క్రిష్ణ, బానోత్ రామా, కోరం సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యాకార్మిక పోరాటాలు నిర్మించాలి....

**-అక్టోబర్ 20న టీ యు సి ఐ లో ఐ ఎఫ్ టీ యు విలీనం సభను జయప్రదం చేయండి...**
**-ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ పిలుపు**



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:-**
అక్టోబర్ 20న హైదరాబాద్ లో జరిగే టీయుసిఐ లో ఐఎఫ్టీయు విలీన సభను జయప్రదం చేయండని చింతకాని మండలం నాగులవంచలో గ్రామపంచాయతీ వర్కర్స్ దగ్గర కరపత్రాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సందర్భంగా ఐ ఎఫ్ టీ యు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గంపై ప్రభుత్వాల యజమాన్యాల అణచివేత దోపిడీ పెరుగుతుందని కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక దోపిడీయే కాకుండా మతోన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నదని ఆయన అన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదని ఆయన న్నారు. దేశంలో కార్మికులు అనుభవి స్తున్న పాక్షిక చట్టాలు సైతం సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చు తుందని విమర్శించారు. బహుళ జాతి కంపెనీలకు సాగిలపడి మొక్కుతున్నదని కార్మికుల జీవితాలను ఛిద్రం చేస్తున్నదని ప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నిటిని ప్రైవేటు వారికీ అప్పచెప్పుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగాలలో పనిచేసే పర్మినెంట్ కార్మికులను తొలగిస్తున్నదని విఆర్ఎస్లను ఇచ్చి ఇంటికి పంపుతున్నారని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్లను పెంచుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే నావిక రక్షణ బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి లాంటి సంస్థలను ఆదాని అంబానీలకు అప్పనంగా ఇవ్వడం ప్రారంభించిందని మొత్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఆయన విమర్శించారు. దేశ జనాభాలో 45 కోట్ల కార్మికులలో కేవలం 6 కోట్లు మాత్రమే సంఘ టిత రంగంలో ఉన్నారని మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడుపేదరికం లో జీవిస్తున్నారని వారికి కనీస వేతనాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ ఐక్యతకు,సమిష్టి ఉద్యమానికి దేశ వ్యాప్త సంఘ నిర్మాణానికి ఇఫ్టు పరితపించిందని నిర్దేశించిన లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించిందని ఆయన తెలిపారు. 14 రాష్ట్రాలలో సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేసిన టియుసిఐ లో విలీనమై కార్మికవర్గ పోరాటాలు నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యు నియాన్ చింతకాని మండల నాయకులు రాజకుమార్ కొండన్న బుచ్చిబాబు పద్మక్క పుష్పక్క భాష తదితరులు పాల్గొన్నారు.

# దార్శనీకుడు రతన్ టాటా



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
రతన్ నావెల్ టాటా దేశం గర్వించదగ్గ ఒక జాతి రత్నం అని నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. పాఠశాలలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో రతన్ టాటా జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..రతన్ టాటా ఒక గొప్ప వ్యాపారవేత్త, మానవతావాది, కర్మయోగి అని ఆయన పేర్కొన్నారు. సమయపాలన, విలువ తెలిసిన వ్యక్తి ఆయన నిజమైన భారత రత్నం అన్నారు. నిజాయితీకి , ఈ దేశ కీర్తి ప్రతిష్టలను వ్యాపార దక్షతను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు, ఉపాధ్యా యులు మౌనం పాటించారు. రతన్ టాటా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్19) మండలం లోని ఇటీవల ఐదు రోజుల జాతర జరిగిన ఉసిరికాయలపల్లి గ్రామంలో కల శ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో శనివారం జాతరలో గ్రౌండ్లో దేవాలయ పరిసరాల ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను దేవస్థానం వారు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి శుభ్రం చేయుట జరుగుతుందని పర్సాట్రస్ట్ పర్సా పట్టాభి రామారావు దేవాదాయ శాఖ ఈవో కొండకింది వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు. శ్రీ కోట మైసమ్మ దేవస్థానం ఉసిరికాయలపల్లి గ్రామం నందు ఈరోజు జాతర గ్రౌండ్లో మరియు దేవాలయ పరిసరాల నందు ఉన్న వ్యర్థాలను దేవస్థానం వారు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి శుభ్రం చేయుట జరిగినది.

# బాధితునికి ఆర్థిక వితరణ ఎస్కే గౌసుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్19)మండల కేంద్రంలోని యాదవ బజార్కు చెందిన రాబోత్ కుమార్ కొంతకాలంగా కిడ్నీ ,మోకాళ్ల నొప్పుల వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. అతను నిరుపేద కావడంతో,వైద్యం చేయించు కోవడానికి ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ బుధవారం కుమార్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుమార్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి, బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్నారనీ, తన వైద్య ఖర్చులకు నగదు సాయం అందించిన గౌసుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో... పాలిక రమేష్ ఖలీల్ ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ పాలిక కోటయ్య లాలయ్య సత్యం రోబో తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
వైరా మండలం రెబ్బవరం గ్రామంలో గుడిపాటి రత్తమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది నిరుపేద కుటుంబం కావడంతో హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రత్తమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నిరుపేద కుటుంబాలకు హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆర్థిక చేయూతనందిస్తుందని సంస్థ నిర్వాహకులు నిమ్మ తోట జాన్ తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ వితరణ




**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆద్వర్యం లో గొల్లినపాడు కి చెందిన దివ్యాంగురాలు కంచర్ల నాగేంద్రమ్మకు వీల్ చైర్ 6 వ వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం గారి ఆర్థికసహాయం తో అందించటం జరిగింది . ఈ కార్యక్రమములో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవటం లో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిజేశారు ఈకార్యక్రమము లో జీయస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు డీజేయస్ లగడపాటి ప్రభాకరరావు జడ్పీ ఉంద్రు వరలక్ష్మి గంగవరపు కిషన్ సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి మరియు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి





**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులలో విద్యార్థుల హాజరు గమనించి వారితో సంభాషించారు. సైన్స్ విద్యార్థులు తప్పనిసరిగా ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్ రాసి మంచి ర్యాంక్ సాధించాలని కోరారు. అలాగే ఆర్ట్స్ విద్యార్థులు ప్రముఖ జాతీయ యూనివర్సిటీల లో సీట్ సాధించి ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రంథాలయాన్ని పరిశీలించి సైన్స్ విద్యార్థులందరికీ EAPCET, NEET పుస్తకాలను ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అందరూ విద్యార్థులు రోజు జీకే పుస్తకాలు, న్యూస్ పేపర్ చదవాలని కూడా కోరారు. విద్యార్థులంతా యూనిఫాం డ్రెస్ ధరిస్తే మరింత క్రమశిక్షణ గా మెలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీపురం రైల్వే స్టేషన్ తాత్కాలికంగా తరలింపు వాయిదా...




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్19) మండలంలోని గాంధీపురం రైల్వే స్టేషన్ తరలింపు తాత్కాలికంగా వాయిదా వేస్తున్న సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి శనివారం గాంధీ పురం రైల్వే స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ స్టేషన్ చర్లపల్లి వద్ద నూతనంగా నిర్మించిన స్టేషన్ కి తరలించడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉండదని నూతన రైల్వే స్టేషన్ కు ప్రయాణికులకు రహదారి లేకపోవడం చర్లపల్లి నుంచి వస్తున్న ప్రయాణికులకు స్టేషన్కు వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని ఇటు గాంధీనగర్ నుండి నూతన రైల్వే స్టేషన్ వరకు చెరువులో రహదారి సౌకర్యం కూడా లేదని రైల్వే అధికారులకు విన్నవించారు. దీంతో స్పందించిన రైల్వే అధికారులు రెండు సంవత్సరాలు పాటు తాత్కాలికంగా గాంధీ పురం రైల్వే స్టేషన్ తరలింపును వాయిదా వేస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి మీడియాతో అన్నారు .దీంతో ఈ ప్రాంత వాసులు వేముల రామ్మూర్తిని అభినందించారు.

# 61,26,000 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## -పాల్గొన్న ఎంపీ రామ సహాయం, ఎమ్మెల్యే మట్ట దంపతులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**





స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో 216 మంది లబ్ధిదారులకు 61,26,000 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి పట్టణం 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, సత్తుపల్లి మండలం 19 సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కులు, వేంసూరు మండలం 23 సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కులు, తల్లాడ మండలం 70 చెక్కులు, పెనుబల్లి మండలం 21 చెక్కులు, కల్లూరు మండలం 52 చెక్కులు గ్రామాల వారీగా మొత్తం 216 చెక్కులు గాను 61,26,000 రూపాయలు విలువ గల చెక్కులు శనివారం ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేసిరు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల గురించి అనుక్షణం ఆలోచిస్తూ పేద ప్రజల ప్రతి ఒక్కరి ఆర్థిక ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని వారి కోసం ఇంతటి మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపినరు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ, బి సి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి , ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి, అసిస్టెంట్ ప్రోహిబిషన్, జ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ, ఎం ఆర్ ఓ ,ఎక్సైజ్ సీ ఐ, సత్తుపల్లి పోలీస్ శాఖ సి ఐ ,సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ కౌన్సిలర్స్, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్, ఐ ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు.....

**-సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి**
**-చింతకాని సొసైటీలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన**
**-తాసిల్దార్ కూరపాటి అనంతరాజు.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**





రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని వచ్చి అమ్ముకొని అధిక లాభాలు పొందాలని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు. శనివారం మండల పరిధిలో చింతకాని సొసైటీ కార్యాలయంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోకుండా, కింటాకు 500 చొప్పున బోనస్ ఇస్తూ లాభం పొందే విధంగా ప్రభుత్వమే కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు పండించిన వరి ధాన్యం ఎవరు కూడా దళారులకు అమ్ము కొని, మోస పోవద్దని, రైతులకు తెలిపారు. కార్యక్రమంలో చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు, ఐకెపిఎ పిఎమ్ తిరుమలరావు, సిసి లక్కిరెడ్డి అనురాధ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, కొల్లి గోవిందరావు, మాదినేని రవి, కాంగ్రెస్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, మండల నాయకులు షేక్ అఫ్జల్ సాహెబ్, కేతిబోయిన పుల్లయ్య. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో కారు దగ్ధం

**ఖమ్మం , సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 19 :**

ఖమ్మం వైరా రోడ్డు లోని జిల్లా కోర్టు సమీపంలో జాతీయ రహదారి పక్కన నిలిపి ఉంచిన కారులో శనివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు లేచాయి.ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది .కార్లో ఉన్న ఇతర సామాగ్రి, డాక్యుమెంట్లు కూడా మంటల్లో అహుతయ్యాయి.ఈ ప్రమాదంలో TS EX 4065 అనే నెంబర్ గల కారు దగ్ధమైంది .ఆ కారువెవరిదనేది ..ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# గిరిజన సమ్మేళనం విజయవంతంలో అందర భాగస్వామ్యులు కావాలి

## -ఆహ్వాన సంఘం అధ్యక్షులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ఐ**



నవంబర్ 5వ తేదీన ఖమ్మంలో జరుగు రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం జయప్రదం కొరకు అందరూ భాగస్వాములు కావాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పిలుపుని చ్చారు. శనివారం వైరాలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుగు సమ్మేళనం ప్రచార కరపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ శ్రీరాం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా జాతి కోసం, జనం కోసం గిరిజన సంఘాన్ని నిర్మించి అనేక ఆందోళనలు, పోరాటాలు చేసి హక్కులు సాధించారని ఆయన గుర్తు చేశారు. గిరిజన జాతి హక్కుల కోసం పోరాడిన ప్రతి నాయకుడిని గుర్తుం చుకుంటామని, ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం విజయవంతం కొరకు తన వంతుగా అన్ని విధా లుగా సహకరిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గిరిజనులు, పేద ప్రజలు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కులు సాధించడంలో గిరిజన సంఘం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. తండాలను పంచాయతీలుగా గుర్తించడంలో గుగులోత్ ధర్మా , భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్ర కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శీలం నర్సిరెడ్డి, గిరిజన సంఘం జిల్లా.

# నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**-మొత్తం 21 మంది విద్యార్థులకు 1,05,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఎంపీ రామ సహాయం ,ఎమ్మెల్యే మట్ట.**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**





స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం 10 మంది, కల్లూరు మండలం లో 8 మంది, పెనుబల్లి మండలం లో 1 , వేంసూరు మండలం లో 2 కలిపి మొత్తం 21 మంది నీట్ లో ఎంబిబిఎస్ సీట్లు సాధించిన వారికీ సన్మానం చేసి ఆషా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఒక్కొక్క విద్యార్థికి 5,000 రూపాయలు పుస్తకాలు ఖర్చు నిమిత్తం మొత్తం 21 మందికి 1,05,000 రూపాయలను ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేసినారు.వారు మాట్లాడుతూ ఎంతో కష్ట పడి చదువుకొని ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గం కీర్తి ప్రతిష్ట లు నిలబెట్టారు,ఎన్నో కుటుంబ ఆర్థిక కష్టాలు అనుభవించి మిమ్మల్ని చదివించిన మీ తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు అని తెలుపుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, సంక్షేమం కోసం మా వంతు పూర్తి సహకారం అందిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, బిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి , ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి , అసిస్టెంట్ ప్రోహిబిషన్ & జ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీఓ , ,, సత్తుపల్లి పోలీస్ శాఖ సీ కే సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ కౌన్సిలర్స్, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి - సి. పి. యం

**ఖమ్మం, సూర్య ప్రతినిధి**



ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్, మరియు టిఫా సేవలను వెంటనే పునరుద్ధరణ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ యల్.కిరణ్ కుమార్ కు సి. పి. యం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ...గత కొద్దిరోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి అని, పేదలకు, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్ ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు.ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పక్షవాతం బాధితులకు, ఇతర వ్యాధులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. మహిళలకు ఉపయెగపడే టిఫా స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు అని, 30 లక్షలు ఖర్చు పెట్టినా ఉపయెగం లేకపోవడంతో మహిళలు బయట ప్రయివేటు ఆసుపత్రిలో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు. సీటీ స్కాన్ కు, టిఫా స్కానింగ్ కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కాలంగా త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గుండె సంభవించి వెంటనే ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు రమేష్, భద్రం, ఉపేంద్ర, సాగర్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభయాత్ర







**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు శనివారం రాత్రి మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో అమ్మవారి ఊరేగింపు శోభయాత్ర ఎంతో వైభవ పేతంగా జరిగింది. చివరి రోజు శోభా యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు లు పాల్గొని అమ్మవారికి శోభాయాత్రను ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరం రావు లు మాట్లాడుతూ అమ్మ వారి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యం, ఆధ్యాత్మిక పెంపొందించడానికి దోహద పడతాయాన్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఉండి ప్రజలు సుఖ శాంతులతో విలసిల్లాలని అమ్మవారి ఆశీస్సులు వారికి వుండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి ఊరేగింపు బోనకల్ గ్రామంలో పురవీధుల్లో నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. డూప్ హీరోలా డాన్సులు, నృత్యాలు, డీజే డాన్సులు, మ్యాజిక్ షో, డప్పు వాయిద్యాల నడుమ కోలాటం ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు తెల్లవారుజాము వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, చావా హనుమంతరావు తేళ్లూరి రమేష్, గద్దల వెంకటేశ్వర్లు, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోత్ రమేష్, గంగుల శ్రీనివాసరావు, గంగుల పుల్లయ్య, గంగుల నాగయ్య, యంగల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ విద్యుత్ ఏఈఈగా మనోహర్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏఈఈగా మనోహర్ శనివారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఇప్పటివరకు ఏఈఈగా పనిచేసిన ఉమామహే శ్వరరావు బదిలీపై ఖమ్మం వెళ్లగా, అక్కడ పని చేస్తున్న మనోహర్ బోనకల్ కు వచ్చారు. మండ లంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యల తలెత్తకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తానని తెలిపారు.

## జామ మస్జీద్ ఇమామ్ అజీజ్ కుటుంబానికి అండగా పువ్వాడ

### –లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్





**ఖమ్మంసూర్య (మేజర్ న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జామ మసీద్ ఇమామ్ అజీజ్ గారి కుటుంబానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## నంబర్ ప్లేట్ ,రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతున్న

# 55 ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు : ట్రాఫిక్ ఏసీపీ







**ఖమ్మం (సూర్య బ్యూరో):** వాహనాలకు రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా వుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివా సులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నగరంలో నెంబర్ ప్లేట్ , రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎద్దైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు ఆవుతాయని అన్నారు.

ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ.. చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టమని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు.ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు ఎస్సై రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు మరియు మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల







**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 19:–** ఒకే రోజు ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు మరియు మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల టూవీలర్ రంగంలో బజాజ్వారు ప్రపంచంలోనే మొదటిసారిగా సిఎన్జి ద్వారా నడిచే ఫ్రీడమ్ బజాజ్ బైక్ తమ అధికృత డీలర్ వెంకటరమణ ఆటోమొబైల్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతున్నదని గవర్నమెంట్ సబ్సిడీ ఇవ్వడం వల్ల ఎలక్ట్రికల్ సిఎన్జి గ్యాస్ వాహనాలు ప్రజలు ఎక్కువగా వాడుతున్నారని ఫోర్ వీలర్ రంగంలోనే కాకుండా టు వీలర్ రంగంలో కూడా బజాజ్ వారు సిఎన్జిని తీసుకురావడం ఎంతో సంతోషదాయకమని అని అన్నారు. అలాగే మీ వాహనాలకు ఎప్పటికప్పుడు ఇన్సూరెన్స్ ఎలా కడుతున్నారో మన ఖమ్మం ప్రజలందరూ మున్సిపల్ టాక్స్ లు కూడా సకాలంలో కట్టి ఖమ్మం అభివృద్ధికి మీ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా సందర్భంగా వివిసి గ్రూపుల సంస్థ అధిపతి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి గ్రూప్ ఒకేసారి మూడు రకాల వాహనాలు విడుదల చేయటం ఇదే మొదట సారి అన్నారు. మొదటిగా ప్రపంచంలోనే మొదటిసారిగా బజాజ్ వారు టు వీలర్ రంగంలో సిఎన్జి వెహికల్ తీసుకురావటం ఎంతో ఆనందదా యకం అన్నారు. ఈ సిఎన్జి వెహికల్ పెట్రోల్ మరియు సీఎన్జీలో పనిచేస్తుందన్నార. రెండు కేజీల సిఎన్జి మరియు పెట్రోల్ తో సుమారు 300 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందని అన్నారు. ఈ సిఎన్జి బైక్ ప్రీమియం లుక్ తో బ్యాటరీ లైఫ్ ఇండికేషన్ తో బ్లూటూత్ కనెక్టివిటీ తో మిస్సెడ్ కాల్ నోటిఫికేషన్ తక్కువ ధరకే ఇన్ని ఫీచర్స్ అవుతుంది అన్న ఫీలింగ్ జరుగుతుంది అని అన్నారు ఈ సీఎన్జీ బైక్ ఎక్స్ షోరూం ధర 94,995 లభ్యమవుతుంది అన్నారు. కెటిఎమ్ బైక్ ప్రియులకు సరికొత్తగా డ్యూక్ 200 సిసి టూ టౌన్ బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేయడమైనది. అలాగే మహేంద్ర మహీంద్రా మొదటిసారిగా 05 డోర్లతో 6 ఎయిర్ బ్యాగులతో వచ్చినదని అన్నారు. ఈ మహేంద్ర కార్ బుకింగ్స్ ఓపెన్ చేయగానే ఒక గంటలో ఒక లక్ష 75000 కార్స్ బుక్ అయినవి. అంతే ఎంత డిమాండ్ గా ఉన్నదో అర్థం చేసుకోవాలని అన్నారు. మహేంద్ర కార్ పై కస్టమర్లకు ఉన్న ఒక నమ్మకమని నిరూపితమైనది. పవర్ఫుల్ సీతో ఆటోమేటిక్ మ్యాను ఆటోమేటిక్ మరియు మాన్యువల్ తో ఎక్స్ షోరూం ధర ఏమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గారు మరియు టూ టౌన్ సీఐ బాలకృష్ణ మరియు వివిసి సంస్థల చైర్మన్ ద్రౌపతి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు

# 100 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలు అందించిన - ఎంపీ , ఎమ్మెల్యే

– కాంగ్రెస్ ప్రభుత్వంలో గీత కార్మికులకు మరెన్నో సంక్షేమ పథకాలు అందుతాయి – ఎమ్మెల్యే మట్ట.

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం 25 మంది , వేంసూరు మండలం 28 మంది, పెనుబల్లి మండలం 24 మంది , కల్లూరు మండలం 23 మంది మొత్తం 100 మంది గీత కార్మికులు సోదరులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు,రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆసిస్సులు తో కిట్లను శనివారం ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేసినారు.వారు మాట్లాడుతూ గీత కార్మిక సోదరులు ఎవ్వరు కూడా తాటి చెట్లు ఎక్కేటప్పుడు ఎలాంటి అవంతారియా సంఘటనలు జరగకుండా వారి ఆరోగ్య రక్షణ దృష్ట్యా రేవంత్ రెడ్డి పర్వత శిఖరాలు ఎక్కే నిప్పుల సలహాలు తో ప్రత్యేకంగా తయారు చేయించిన రక్షక కవచాలను అందించటం జరుగుతుంది అని తెలియజేసారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో గీత కార్మికులకు మరెన్నో సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో ఆర్డీవో, బిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి, ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి , అసిస్టెంట్ ప్రోహిబిషన్ ,ఎ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీఓ , ఎంఆర్ఓ ,ఎక్సైజ్ సీ ఐ, సత్తుపల్లి పోలీస్ శాఖ సీ ఐ,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ కౌన్సిలర్స్, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు..



# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి....

–జిల్లా సహకార అధికారి –జి.గంగాధర్

–సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

–ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024–25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లా డుతూ, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ. టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నా ణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసీఫ్ అన్వర్, టి. వెంకటేశ్వర్లు, ఎఫ్జిఐ టెక్నికల్ అసిస్టెంట్ రాంచందర్, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌలి రైతుకి నష్ట పరిహారం

## – అందించిన ఎమ్మెల్యే రాగమయి.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



గత ఆగస్టు నెలలో సంభవించిన వరదల వలన వి ఎం బంజర్ జంగాల కాలనీకి చెందిన తూరపాటి అబ్బు స్వామి కి చెందిన కోళ్ల ఫారంలో సుమారు 2 వేల కోడి పిల్లలు మృత్యువాత చెంది ఆర్థికంగా నష్టపోయాడు. అబ్బు స్వామి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు మన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మృతి చెందిన కోళ్ల విషయంలో అబ్బు స్వామికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించి రాష్ట్ర ప్రభుత్వం నుండి పదివేల రూపాయలు మంజూరు చేయించారు. వి ఎం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, భూక్య పుల్లయ్య, వెంకటేశ్వరావు తదితరులు చెక్కును బాధితుడు అబ్బుస్వామికి అందించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మధిర పట్టణ మున్సిపల్ కమిషనర్ గా ఎ. సంపత్ కుమార్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన షఫీ ఉల్లా ఖమ్మం మున్సిపాలిటీకి బదిలీ కాగా, ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించిన సంపత్ కుమార్ బదిలీ పై మధిర పట్టణానికి వచ్చారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్ కు మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ విద్యాలత మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ రేవతి మరియు సిరివేరు వేణు తదితరులు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని కోరారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి ..స్పృహ కోల్పోయిన మహిళ రైతులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**





ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామంలో పిడుగు పాటుతో తల్లి కూతుర్లు స్పృహ కోల్పోయారు తండాలో మిర్చి తోటలో పని చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు రావడంతో కొంతసేపటికే పెద్ద శబ్దాలతో పిడుగుపడి బచ్చోడు తండా కు చెందిన భూక్య. శారద వయసు 35 సంవత్సరాలు. కూతురు భూక్య. దేవి వయసు 19సంవత్సరాలు. ధరావత్ జీజ.50 సంవత్సరాలు అక్కడికక్కడే స్పృహ తప్పి కింద పడిపోయారు గమనించిన గ్రామస్తులు బాధితులకు ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత వైద్య సేవ నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు భూక్య శారద ఆరోగ్యం విషమించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు దావకానకు తరలించారు మిగతా ఇద్దరూ కోలుకున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు.

# 150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..



**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ :–**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండల లోని మల్లేపల్లిలో లారీ, బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 300 బస్తాలు (సుమారు 150 క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. పేదలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందని అధికారులు తెలిపారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి లారీ, బొలెరో వాహన లో రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 150 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కూసుమంచి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మూడ నమ్మకాలను వీడి... విజ్ఞానం వైపు పయనించాలి

**-మేధావులు, విద్యావంతులను గౌరవించుకోవాలి**

**-సామాజిక ఉద్యమకారుడు బైరి నరేష్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు మూడ నమ్మకాలను వీడి... విజ్ఞానం వైపు అడుగులు వేయాలని సామాజిక ఉద్యమకారుడు బైరి నరేష్ సూచించారు.మండల కేంద్రంలో అపరమేధావి దివ్యమూర్తి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బౌద్ధక్షేత్రం ను సందర్శించారు.బౌద్ధక్షేత్రం య్నొక్క చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కళాకారులలో నైపుణ్యం, ప్రావీణ్యం ను గుర్తించి అభినందించాలని సూచించారు.యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ప్రతిభా పాటలను మెరుగుపరుచుకోవాలని అన్నారు .విజ్ఞానం వైపు అడుగులు వేయటంతో మంచి భవిష్యత్ ను పొందు తారని అన్నారు. మేధావులు విద్యావంతులను గౌరవించే సంస్కృతిని సమాజంలో రావాలని అన్నారు.కానీ ప్రస్తుతం రౌడీ సీటర్స్, దాదాగిరిచేసే వారిని గుర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మానవతా విలువలు పెంపొందించుకోవాలని అన్నారు. అతను అవుతున్న విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళలు పిల్లలకు భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి యువతను సన్మాన మార్గంలో పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. జ్ఞాపక శక్తి ఉన్న వారిని గుర్తించి వారి ప్రతిభను సమాజం కు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం దివ్యవమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌ మెనీ టీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి సైదారావు గౌడ్,సామాజిక కార్యకర్తలు పల్లె పొంగు నాగభూషణం,కే బాబురావు, సురేపల్లి జ్ఞాన రత్నం,కాలెపుంగు బాబు, కాకుమాను మల్లికార్జునరావు ,తోళ్ల వీరస్వామి పాల్గొన్నారు.

# రెండు లక్షల రైతు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, -24న పార్టీ మండల మహాసభను జయప్రదం చేయండి**

**-పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రెండు లక్షల రూపాయల అప్పు కలిగిన రైతులకు సుమారు 13 వేల కోట్ల రూపాయలు పైగా ప్రభుత్వం మాఫీ చేయాల్సి ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నేటికీ రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరంపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ... ఈనెల 24న మండలంలోని మోటాపురం గ్రామంలో జరిగే పార్టీ మండల మహాసభకు జనం వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి,నాయకులు రచ్చ నరసింహారావు పగిడి కత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య,బెల్లం లక్ష్మి, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్,బలుసు ప్రమీలా పాల్గొన్నారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలి

**– ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**



కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , సీనియర్ నాయకులు చెన్నకేశవరావు మరియు ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లా డుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.సత్తుపల్లిలో జిఎం కార్యాలయం నిర్మాణం మొదలై సంవత్సరాలు గడుస్తున్న ఇంకా పూర్తి కాకపోవడం వల్ల సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేశారు. జిఎం కార్యాలయం విషయమై స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి మట్ట రాగమై దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ పలుమార్లు సింగరేణి యాజమాన్యం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ జీఎం కార్యా లయం ప్రారంభానికి నోచుకోకపోవడంపై కార్మిక వర్గం విచారం వ్యక్తపరుస్తున్నారని తెలియచేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సత్తుపల్లి జిఎం కార్యాలయం ప్రారంభించాలని ,పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని , ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ , కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని , కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి , ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రషీద్ , తిరుమల రావు , రమేష్ , సుందర్ , రవిబాబు , మున్వర్ ఖాన్ , మాటేటి రమేష్ , అన్వర్ జానీ , నరేందర్ , పొట్టి కిరణ్ , కొమురయ్య , నాగేందర్ , మోసిన్ , చెరుకు రాజు , సుదర్శన్ , దాసరి శ్రీనివాస్ , శ్రీధర్ , సుధాకర్ , రాజేందర్ , లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూసుమంచి రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు సమిక్ష సమావేశం



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్. కూసుమంచి రైతు వేదికలో శనివారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత , డివిజన్లోని నాలుగు మండలాల్లో వ్యవసాయ అధికారులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో వరి కోతలు మొదలవుతున్నందున వ్యవసాయ విస్తరణ అధికారులందరూ ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నియమాలను సూచించారు. అదేవిధంగా పంట నమోదు, రైతు బీమా, ఆయిల్ పామ్ సాగు మొదలగు అంశాలపై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు , 29 క్లస్టర్ లో ఏ ఈ ఓ లు మరియు టెక్నికల్ ఏవో పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

**సత్తుపల్లి మేజర్ /వేంసూరు సూర్య న్యూస్.**



మండల పరిధిలో అమ్మపాలెం గ్రామలో పెద్ద చెరువు చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి మృతి చెందడం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అమ్మపాలెం గ్రామానికి చెందిన పుచ్చ వెంకటేశ్వరరావు 35 పోలీసులు మృతదేహానికి వెలికి తీసి అనంతరం పోస్టుమార్టంకు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

# పెండింగ్‌లో వున్న డిఎ లు పీఆర్సీని వెంటనే ప్రకటించాలి...చావ.రవి

**– ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలి**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం,నల్లగొండ,వరంగల్ నియోజక వర్గంలో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటును నమోదు చేసుకోవాలని టీ ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీజేఏసి రాష్ట్ర కో చైర్మన్ చావ.రవి కోరారు.అర్హత ఉన్న ఉపాద్యాయుల ఓటు నమోదు కొరకు యూటీఎఫ్ సంఘం మండలద్యక్షులు చిలుకూరి.వీరాస్వామి ఆధ్వర్యంలో శనివారం తనికెళ్ళ లోని మైనార్టీ,జ్యోతిబాయి పూలే పాఠశాలల్లో సందర్శించి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఉపాద్యాయుల సమస్యలను పరిష్కారం కోసం శాసన మండలిలో మనం బలపరిచే అభ్యర్థి గెలిపిస్తే మన తరుపున గొంతుకై పోరాడవచ్చాన్నారు .ఖమ్మం,నల్లగొండ,వరంగల్ శాసనమండలి అభ్యర్థిగా బరిలో ఉన్న అలుగుబెల్లి.నర్సిరెడ్డినీ టీ ఎస్ యూటీఎఫ్ సంఘం బలపరిచిన విషయం గుర్తు చేస్తూ గెలుపుకు కృషి చేయాలని కోరారు.గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు జీరో వన్,జీరో హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని,ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు వెంటనే జారి చేయవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కేర్ టేకర్ డిప్యూటీ వార్డెను ఏర్పాటు చేయాలని టైమింగ్స్ మార్పులు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కే.రంజాన్,మైనార్టీ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్,జ్యోతిబాపూలె వింగ్ ప్రధాన కార్యదర్శి లివింగ్ స్టన్,మండల ప్రధాన కార్యదర్శి మాదల.ప్రసాద్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు ఈ బుడతడు





**వయసు చిన్నది ఆశయం గొప్పది**

**రెండేళ్ల వయసు నుండే మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడుతున్న బాలుడు**

**పద్మశ్రీ వనజీవి రామయ్య చేత బళా అంనిపించుకున్న చౌహాన్**

**తన పేరును వృక్షమిత్ర చౌహాన్ గా మార్చుకున్న బాలుడు**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చిన్నతనంలోనే ప్రకృతి ప్రేమికుడిగా మారిన ఈ బుడతడు ప్రతి మారుమూల గ్రామంలో కూడా మొక్కలు నాటి అందరికీ అవగాహన కలగాలనే ధ్యేయంతో చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కు చెందిన విశ్వామిత్ర చౌహన్ అనే బాలుడు గత రెండేళ్లుగా మొక్కలు నాటుతున్నాడు. దానిలో భాగంగా శనివారం చంద్రుగొండ మండలంలోని మారుమూల గ్రామమైన గుర్రాయిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి తన తండ్రి సహాయంతో విశ్వామిత్ర చౌహాన్ మొక్కలు నాటారు. తొలుత సరస్వతి దేవి విగ్రహం ముందు మొక్కను ఉంచి పాఠశాల ఆవరణలో ఔషధ మరియు పండ్ల మొక్కలు నాటారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆ చిన్నారి బాలుడుకి శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా బాలుడి తండ్రి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల వయసు నుండి తమ కుమారుడు మొక్కలపై మక్కువ పెంచుకుని అప్పటి నుండి వేలాది మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ఇప్పుడున్న ఎంతో మంది మంత్రులకు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు మొక్కలు బహుకరించి వారితో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. విశ్వామిత్ర కు కలెక్టర్, వివిధ ఆర్గనైజేషన్ ల చేత నంది ఇతర అవార్డులు, మెడల్స్ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆరోగ్యవంతమైన వాతావరణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రావీణ, టీచర్ కృష్ణకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టియుసిఐ లో విలీనం కొరకు కదిలిరా కార్మిక ఐఎఫ్ టి యు పిలుస్తోంది



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** హక్కులు సాధించుకునేందుకు బలమైన విప్లవ కార్మిక నిర్మాణం కొరకు టియుసిఐ లో విలీనం కొరకు కదిలిరా కార్మికన్నా ఐ ఎఫ్ టు యు పిలుస్తోంది. అంటూ ఐఎఫ్టియు నేతలు పేర్కొంటున్నారు. విలీన సభ ప్రచారంలో భాగంగా శనివారం హమాలీ, మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక జిసిసి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లెందు ఏరియా కార్యదర్శి, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, ఐఎఫ్ టియు, టియుసిఐ లో విలీనం కొరకు, ఈనెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఐఎఫ్ టియు గత నాలుగు దశాబ్దాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడిందన్నారు. సింగరేణిలో కార్మికుల పెన్షన్ కోసం కార్మికుల నుండి డబ్బు వసూలు చేస్తే, ఈ విషయము సమంజసం గా లేదని తిరిగి కార్మికులకు డబ్బులు ఇప్పించే దాంట్లో ప్రధాన పాత్ర ఐ ఎఫ్ టు యు పోషించిందన్నారు. కొత్త రంగాలను అన్వేషిస్తూ ఐఎఫ్టియుని బలోపేతం చేస్తూ ప్రభుత్వం యాజమాన్యాల మీద ఒత్తిడి చేస్తూ సింగరేణి వార్షిక లాభాలలో రూ 5 వేలు ఇన్సెంటివ్ సాధించడంలో ప్రధాన పాత్ర ఐఎఫ్ టియు పోషించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐఎఫ్టియుని టియుసిఐ లో విలీనం చేసి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్వహించి మోడీ ప్రభుత్వాన్ని అడ్డుకునే విధంగా కార్మికులను చైతన్యవంతం చేయడం కొరకే ఈవిలీనం అని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఐఎఫ్టియు ఏరియాకమిటీ నాయకులు మోటం సంపత్, బొల్ల సీతారాములు, బొల్లి రవి, శ్యామ్, కే వెంకటయ్య, గుల్ల వెంకన్న, కే ఐలయ్య భాజ్య శీను, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పై ఆగని అత్యాచారాలు – జిల్లా జడ్జి ఆవేదన




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** బాలికల పై అత్యాచారాల నిరోధక చట్టం (పోక్సో) క్రింద అనేక మంది నిందితులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధిస్తున్నప్పటికీ, బాలికలపై అత్యాచారాలు ఆగటం లేదని, పోక్సో చట్టం దీనిని నిరోధించలేక పోతున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు.), బార్ అసోసియేషన్ నిర్వహించిన న్యాయవాద వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. నూతన మేజర్ చట్టాల అమల్లో సందేహాలు తలెత్తుతున్నాయని, అవి పరిష్కారం కావల్సిన అవసరముందని ఆయన చెప్పారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎం.వి. ప్రసాద్ రావు అధ్యక్షత వహించిన ప్రారంభ సభలో రాష్ట్ర అధ్యక్షులు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, కొత్త గూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారా యణి, ప్రసంగించారు. ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కార్యదర్శి రమేష్ కుమార ముక్కడ్ స్వాగతం పలికారు. హైద్రాబాద్ కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సి.వి.ఎల్.ఎన్. మూర్తి ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ బోధించగా, శ్రీమతి వావిలాల ఆశయ మహిళల చట్ట పరమైన హక్కులపై బోధించారు. న్యాయవాదుల సమస్యలపై కొల్లి సత్యనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె. శివరాం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.కిషన్ రావు, జిల్లా కోశాధికారి కిలారు పురుషోత్తం రావు, జిల్లా కమిటీ సభ్యులు కె. అన్నపూర్ణ, సుడిగాలి వెంకట నర్సయ్య, బండారు అరుణ్ చంద్, మేదర మెట్ల శ్రీనివాసరావు, ఉడతనేని శ్రీనివాసరావు, టి. చైతన్య, పాయం రవివర్మ, రావిలాల రామరావు, అరికాల రవికుమార్, దూదిపాల రవికుమార్, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి- సిపిఐ (ఎం)



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నారపు కనకయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో శుక్రవారం రాత్రి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా రైతులు వరి పంటలు కోతకు వచ్చిన కూడా ఇంతవరకు దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించలేదని, వరి పంటను కోసి దాన్యాన్ని గిట్టుబాటు ధర లేకుండా దళారులకు అమ్ముకుంటూ నిక్షరాస రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకానికి రూ 500 లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులు చాలామంది రెండు లక్షల పైగా ఉన్న వారు బ్యాంకులలో డబ్బులు జమ చేసి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని వారికి వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా లింగబోయిన వెంకటేశ్వర్లు, ఏకలక్ష్మిని ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పార్కలగండి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కోండ్రు వెంకటేష్ గతంలో రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డాడు. వారికి మోచేతి శాస్త్రచికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి ఎమ్మెల్యే ట్రీట్మెంట్ కోసం పంపించగా రూ 1 లక్ష అవసరం అవ్వగా ఎల్ఓసీ మంజూరు చేపించి అట్టి చెక్కును వారికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అందజేశారు.

## పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి రహమాన్

### వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డుల పరిశీలన





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని శనివారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ తనిఖీ చేసారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సత్రుప్తి వ్యక్తం చేసారు. పోలీస్ సిబ్బందికి విధులకు సంభందించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో సత్ప్రవర్తన, అంకితభావంతో విధులు నిర్వహించుకోవాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది ఆరోగ్యానికి సంభందించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి పలు వ్యక్తిగత అభివృద్ధి పనుల గురించి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ధరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జీఈసివో




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా లింగ సమానత్వ కోఆర్డినేటర్ (జీఈసీవో) అన్నమని సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో తల్లిదండ్రులతో జరుగుతున్న సమావేశంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థుల గురించి తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను ఆమె తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి కొత్త సాంకేతిక పద్ధతుల్లో విద్యార్థినిలకు విద్యాబోధన చేయాలన్నారు. విద్యార్థినీ లను పరీక్షలు ఏర్పాటు చేస్తూ వారు చేసే తప్పిదాలను మరోసారి చేయకుండా వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలన్నారు. కేజీబీవీ లోని దస్త్రాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి కవిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## దశ దిన కర్మలకు హాజరైనఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల మొండికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నూరి సంపత్ నాయనమ్మ చెన్నూరి ముత్తమ్మ దశ దిన ఖర్మల కార్యక్రమం లో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హిందూ దేవాలయాలపై దాడులు చేసే వారిని శిక్షించాలి






విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్రం లో హిందూ దేవాలయాలపై ఇటీవలి కాలంలో లో వరుసగా జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మతోన్మాద జీహాదీ ఉగ్రమూకలు గత నెల రోజులు గా అనేక హిందూ దేవాలయాలపై దాడులు చేయడం జరిగిందనీ అయినా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం ఒక వర్గానికి మద్దతు గా నిలవడమేనన్నారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గంగాధరి సిత మాట్లాడుతూ కావాలనే విదేశీ తీవ్రవాద శక్తుల ప్రోత్సాహంతో మతోన్మాద శక్తులు హిందూ దేవాలయాలపై దాడులకు తెగబడుతున్నాయనీ, ఇలాంటి రోహిగ్యా, పిఎఫ్ఐ ఉగ్రవాదులను తక్షణమే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య, జిల్లా సహ కార్యదర్శి భూక్యా రమేష్, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ మెరుగు చింటేశ్వర్, జిల్లా బజరంగ్దళ్ సాప్తాహిక్ ప్రముఖ్ శ్రీరామోజు మధుసూదన చారీ, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణ, జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ్ రాయల చందర్ రావు, జిల్లా విశేష సంపర్క్ ప్రముఖ్ అజయ్ కుమార్ నాయుడు, జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య, భాజపా జిల్లా అధికార ప్రతినిధి భేమల్ జైన్ కుమార్ , పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోత్ లింబా నాయక్, బజరంగ్దళ్ పాల్వంచ సంయోజక్ రామగిరి ప్రసాద్ , పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, కొత్తగూడెం నగర బజరంగ్దళ్ సంయోజక్ కిరణ్, కొత్తగూడెం నగర సత్సంగ ప్రముఖ్ అత్తులూరి రాము, చుంచుపల్లి మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ కటకం భాస్కర శర్మ, చుంచుపల్లి బజరంగ్దళ్ సంయోజక్ సిరా మహేష్, చుంచుపల్లి బజరంగ్దళ్ కార్యకర్తలు రెశ్వంత్, రితీష్, భద్రాచలం ప్రఖండ విశేష సంపర్క్ ప్రముఖ్ రాఘవ, కొత్తగూడెం, చుంచుపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం ప్రఖండల నుండి అనేకమంది విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, మాతృశక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి




జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పట్ల అవగాహన కల్పించడానికి " అంతర్జాతీయ బాలిక దినోత్సవం" ను జరుపుకోవడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. శనివారం బాబు క్యాంపు గవర్నమెంట్ హై స్కూల్ లొ నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మానసిక ఆరోగ్య దినోత్సవం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియపరిచారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ శ్రవంతి, జ్యోతి విశ్వకర్మ,బాబు క్యాంపు హెడ్ మాస్టర్ బి. నీరజ, ఉపాధ్యాయులు ఎస్.కె దస్తగిరి, సునందిని, ఏ. చందర్ రావు,సౌందర్య,బీమా పీ.డీ స్టెల్లా విద్యార్థులు పాల్గొన్నారు.



## మంచినీటిని ప్రతి రోజూ శుభ్రంగా అందించాలి

### సిపిఎం డిమాండ్

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణంలో మునిసిపాలిటి వార్డుబె అయిన 25, 35, 26 వార్డుల కిన్నెరసాని నీటిని విడుదల చేస్తున్నప్పుడు. త్రాగడానికి పనికి రాకుండా, ఒక రకమైన దుర్గందం వస్తునదని,రంగు కూడా మారి నీళ్ళు వస్తున్నాయని, అట్టి నీళు ళ్ళ వలన మా బస్తి ప్రజానీకం అనేక రోగాలులో బాధపడుతూ, జ్వరాలవు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ఎన్ ఎస్ రాజు , శాఖ కార్యదర్శి గుగులోత్ సక్రం మాట్లాడుతూ హనుమాన్ బస్తీ, గాజుర్రాజం బస్తి బూడిది గడ్డ తదితరు బస్తీలో రోజు మంచినీరు రాకపోవడంతో పాటు మూడు రోజులకు ఒకసారి నాలుగు రోజులకోసారి వస్తున్న సమయంలో మురికి నీరు పంపులో రావడం వల్ల కిన్నర సాని నీళ్లు మొత్తం దుర్గండంతోటి త్రాగడానికి వీలు లేని పరిస్థితి ఉందని వారు అన్నారు. ఇలా మురికి నీరు వస్తే మంచి నీళ్లు ఎలా తాగుతారని వారు అన్నారు. లక్షల రూపాయల నిధులు వెచ్చించి మంచినీటిని శుభ్రంగా ఇవ్వకపోవడం వల్ల ప్రజలు అనేక రోగాలు పాడిన పడి మృత్యువాత పడే అవకాశం ఉందని వారు తెలిపారు.




ఇప్పటికైనా కిన్నెరసాని మంచినీరు రోజువారి అందిస్తూ శుభ్రంగా చల్లగా ఉండే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరాం ఐలయ్య, బాబురావు, తో పాటు బస్తి వాసులు పాల్గొన్నారు.

## పీవీకే 5 గని మేనేజర్ ను కలిసిన టిబిజీకేఎస్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా టిబిజీకేఎస్ నాయకులు పీవీకే 5 గని మేనేజర్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ క్రమంలో కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని మేనేజర్ కి పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ హాజరైయ్యారు. పివి కే 5 టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా నేమీ ళ్ళ వెంకటేశ్వర్లు, టిబిజీకేఎస్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీగా దొంతర పోయిన శ్రీనివాస్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం. సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూరు శంకర్, పాల్గొన్నారు.

## ఈనెల 21 వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల తైక్వాండో ఎంపికలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14, 17 సంవత్సరాల బాలబాలికల తైక్వాండో ఎంపికలు ఈనెల 21వ తేదీన స్థానిక ప్రగతి మైదాన్ కొత్తగూడెం లో నిర్వహించనున్నారని ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఈ . సోమశేఖరశర్మ, ఎం .వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 6వ తరగతి నుండి. పదవ తరగతి వరకు చదువుతూ ,14 ఇయర్స్ పిల్లలు 2011 జనవరి 1 తేదీ తరువాతా జన్మించిన వారు అర్హులు,17 ఇయర్స్ పిల్లలు 01/1/2008 జనవరి 1 తరువాత జన్మించిన వారు అర్హులు అని తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్,ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ మరియు స్టడి సర్టిఫికెట్ తో హాజరు కావాలన్నారు. పేర్కొన్న ధ్రువీకరణ పత్రములు తీసుకొనిరాని వారిని ఎట్టి పరిస్థితులలోను ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శకులు వాసిరెడ్డి నరేష్ కుమార్ ,కే . నర్సింహ మూర్తి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు,వ్యాయామ దర్శకులు అందరు కూడా ఈ నియమ నిబంధనలు పాటిస్తూ క్రీడాకారులు సకాలంలో హాజరు అయ్యేలా చూడాలని కోరారు. మరిన్ని వివరాలకు 9951274678, 9949446551 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం సేకరించాలి



### రైతులు ప్రభుత్వ మద్ధతు ధర పొందేలా చూడాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి దాన్యం సేకరించి ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చూడాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా 8 మండలాల్లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు నియమితులైన సెంటర్ ఇంచార్జ్ లకు డిసిఎంఎస్ కార్యాలయంలో అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ కు గాను వరి ఏ గ్రేడ్ రకానికి రూ. 2350/-, సాధారణ రకానికి రూ. 2300/- ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ లు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ధాన్యం కొనుగోలు చేసి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం వద్దనే ఇంచార్జ్ లు ఉండి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె. సందీప్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ పి. రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి- సిఐటియు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణిలో ఎన్నికలు జరిగి పది నెలలు కావస్తున్న సింగరేణి కార్మికుల అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని వాటిని ఇప్పటికైనా పరిష్కరించాలని కోరుతూ జీఎం పర్సనల్ కవితా నాయుడుకి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, అధ్యక్షులు గాజుల రాజారావు, వై. వెంకటేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్, జేబీసీసీఐ అలవెన్సు కాకుండా సింగరేణిలో అపరిష్కృతంగా ఉన్న అలవెన్సులు అనగా సూపర్వైజర్లకు కన్వేయన్స్, బంగ్లా అప్ కీప్ అలవెన్స్, ఛార్జ్ అలవెన్స్, పరేడ్ అలవెన్స్, రేస్క్యూ అలవెన్స్, టిఏ డిఏ ల రివిజన్, ప్లేడే, పిహెచ్డీల పై ఉన్న ఎన్-1 ఎత్తివేత, మారుపేర్ల మార్పిడి, విజిలెన్స్ విచారణ పేరుతో డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్ సమస్యలు. భార్యాభర్తలు ఉద్యోగులుగా ఉన్న వారికి డిపెండెంట్ ఉద్యోగార్హత గురించి, ఆస్పటల్ సౌకర్యాల మెరుగుదల కొరకు కొత్తగూడెం, గోదావరిఖని,రామకృష్ణ పూర్ ఏరియాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి కొరకు,19240 మాస్టర్స్ పూర్తయిన బదిలీ వర్కర్లకు మీరు ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 2024 నుండి జనరల్ మజ్దూర్ ఇచ్చుట గురించి,కార్మికుల రికార్డు ఆన్లైన్ చేసిన మీదట కార్పొరేట్ హాస్పిటల్స్ రిఫరల్ కొరకు సంబంధిత అధికారి నుండి ధ్రువికరణ పత్రం లేకుండా అనుమతించుట గురించి, పని ప్రదేశాలలో మస్టర్ పడిన తర్వాత సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలను ఆదుకొనుట కొరకు ప్రత్యేక స్కీమును ఏర్పాటు చేయుట గురించి, హెచ్ బి ఎల్ ఆర్ ఎస్ అర్హతకు 5 సం.లు కాకుండా 190/240 మస్టర్లు నిండిన వారికి అర్హత కల్పించుట గురించి. ఈ సమస్యల పరిష్కారం కొరకు తమరు వెంటనే జోక్యం చేసుకొని పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం తెలిపారు.




## సింగరేణి డైరక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ పా తో ఆస్ట్రేలియా మైనింగ్ టెక్నాలజీ కంపనీల సభ్యుల భేటీ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రధాన కార్యాలయములో బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర మైనింగ్ టెక్నాలజీ కంపనీల సభ్యుల బృందం సంస్థ డైరక్టర్ (పి,పి, పా జి.వేంకటేశ్వర రెడ్డి ,సంబంధిత జనరల్ మేనేజర్లతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముందుగా జిఎం(సిపిపి) ఏ.మనోహర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల మరియు భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. డైరక్టర్ (పి,పి) , పా,జి.వేంకటేశ్వర రెడ్డి గారు బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం




ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర మైనింగ్ టెక్నాలజీ కంపనీల బృందం సభ్యులు తమ తమ కంపనీల మైనింగ్, రక్షణ, సాంకేతిక టెక్నాలజీ, యంత్రాల గురించి, బొగ్గు ఉత్పత్తి లో వాటి పని తీరు గురించి వివరించారు. ఈ సమావేశం లో డైరక్టర్ (పి,పి), పా జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఈ,ఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఈ,ఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(ఐటి) రామ్ కుమార్ రావు, ఆస్ట్రేలియా బృందం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళాబహిరంగ సభను జయప్రదం చేయండి

### ఐద్వా రాష్ట్ర రాష్ట్రఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ




**జేకొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 21వ తేదీన కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ప్రదర్శన, బహిరంగసభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ పిలుపునిచ్చారు. శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 21వ తేదీన కొత్తగూడెం పాత బస్ డిపో ప్రాంతం నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు .అలాగే ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, జాతీయ అధ్యక్షురాలు పి.కె. మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ విృడియం. బాబురావు,ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టీ జ్యోతి తదితరులు పాల్గొంటారని తెలిపారు.. మహిళలపై హింస, అత్యాచారాలు వేధింపులకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుదని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళలను మధ్యయుగాలు నాటికి నడిపించాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మహిళల స్వేచ్ఛ ,సమానత్వం విషయాలలో మత భావజాలం ఆధారంగా నియంత్రించడం కోసం ఆర్ఎస్ఎస్ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధిని, సమానత్వాన్ని అడ్డుకోవడం కోసం రాజ్యాంగంలో పేర్కొనబడిన మహిళ హక్కులకు విఘాతం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని వాటికి వ్యతిరేకంగా ఐద్వా పోరాడుతుందని తెలిపారు. మద్యాన్ని ప్రభుత్వాలు ఆధాయ మార్గంగా ఎంచుకున్నాయని దాని ఫలితంగా అనేక కుటుంబాలు ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేయటంలో మద్యం కీలక పాత్ర పోషిస్తుందని మద్యపాన నియంత్రణ చేపట్టడం ద్వారా కుటుంబ వ్యవస్థను నిలబెట్టడంతో పాటు పేదల్లో ఆర్థిక ప్రగతిని సాధించడానికి ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు డ్రగ్స్ పై సరైన నియంత్రణ చేయని కారణంగా యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఫలితంగా కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై చర్చించి పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి , కొత్తగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎ. ఇందిరా ,ఎస్. లక్ష్మి పాల్గొన్నారు.

# నేడు హైదరాబాదులో జరిగే టియుసిఐ లోఐఎఫ్టియు విలీన సభ

## జయప్రదం చేయండి - పెద్ద బోయిన సతీష్.



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** హైదరాబాదులో ఈనెల 20న టి యు సీఐలో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలనికోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ఐఎఫ్టియు కొత్తగూడెం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి పెద్ద బోయిన సతీష్ జిల్లా కార్యదర్శి వై గోపాలరావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అత్యంత క్రూరమైన చట్టాలను తీసుకొస్తూ పోరా డి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం అంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలన్నారు. ఇదే తరుణంలో దేశంలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్న టి యు సి ఐ ద్వారా రాష్ట్రంలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ద్వారా కార్మికులను సంఘటితం చేసి ఉద్యమాలు నిర్వహించడానికి ఒక బలమైన విప్లవ సంఘం సి యు టి ఐ పనిచేస్తుందన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది కార్మిక వర్గ ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించింది నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించే తరుణంలోనే తమిళనాడు. కర్ణాటక. మహారాష్ట్ర. గుజరాత్. బెంగాల్. బీహార్. ఢిల్లీ. పంజాబ్. తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టి యు సి ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) 14 రాష్ట్రాల్లో పని చేస్తుందని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ దృష్టికి వచ్చిందనిఅన్నారు.టియుసిఐ నాయకత్వంతో పలుదపాలు చర్చించి ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది దేశవాపిత నిర్మాణానికై. ఐఎఫ్టియు టియుసిఐ లో విలీనం చేయడానికి ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధులు తీర్మానించారు. ఈ క్రమంలో అక్టోబర్ 20. 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సభ ద్వారా ప్రకటన చేయాలని నిర్ణయించారు.ఈ బహిరంగ ప్రకటన తర్వాత టి యు సి ఐ గా తెలంగాణలో కొనసాగుతుందని అన్నారు ఈ విషయాలను విశాల దృక్పథంతో కార్మిక వర్గం మేధావి వర్గం ఆలోచించాలని కోరారు. 20న జరిగే సభను జయప్రదం చేయాలని జిల్లాలో ఉన్న అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం విలీన సభలో పాల్గొనాలని కోరుతున్నాం. ఈ ర్యాలీలో సిపిఐ ఎంఎల్ మార్క్సిస్ట్ జిల్లా నాయకులుబానోత్ ధర్మ. ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్.ఎం రాజశేఖర్. నాయకులు శంకర్.నాగమ్మ. నాగలక్ష్మి మరియా. సిద్దు. శిరీష. మంగ. కృష్ణ. నరసింహ. పోశం. రామకృష్ణ. కరుణ.సంతోష్.భగవాన్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న అలుమ్ని ప్రతినిధులను అభినందించిన ఎస్సిఈఎస్ కార్యదర్శి




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ హై స్కూల్, కొత్తగూడెంలో 1985లో ఎస్ఎస్సి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఒక అసోసియేషన్ గా ఏర్పడి, 2009 సంవత్సరం నుండి సింగరేణి కాలియరీస్ హై స్కూల్ లో చదువుతున్న పేద విద్యార్థుల స్కూల్ ఫీజు చెల్లిస్తూ ఆర్థిక చేయూత అందజేస్తున్నారు. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ హై స్కూల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న ఈ పూర్వ విద్యార్థులు "లెట్ అస్ పే బ్యాక్ టు ది సొసైటీ " అనే భావనతో 2009 నుంచి పేద విద్యార్థులకు ఆర్థికంగా బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని అల్యూమి ప్రతినిధులు ఏ మురళీకృష్ణ, ప్రస్తుతం యుఎస్ లో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, ఏ షారుఖ్ ఖాజదర్ ప్రముఖ పారిశ్రామికవేత్త , సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యలయంలో సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, ఉప కార్యదర్శి కే సునీల్ కుమార్, ఉప కోశాధికారి వై కాంతారావు , హెచ్ఎం సాయి సుజాత , సొసైటీ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# మహిళల సమస్యలను పరిష్కరించుటకే రాష్ట్ర ఐద్వా మహాసభ – ఆలేటి సంధ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** దేశంలో రాష్ట్రంలో మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపుల ను ప్రతిఘటించుటకు కొత్తగూడెంలో జరిగే రాష్ట్రఐద్వా మహాసభ ఉద్దేశమని ఇల్లందు ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్య అన్నారు. శనివారం స్థానిక ఏలూరు లక్ష్మీనారాయణ భవన్ లో జరిగిన మహిళా ముఖ్య కార్యకర్త సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్య మాట్లాడుతూ ఈనెల 21,22, 23 తారీకుల్లో కొత్తగూడెంలో జరిగే నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులతో పాటు హత్యలు కూడా జరుగుతున్నాయని అన్నారు.నేడు చిన్నారుల నుంచి మొదలుపెడితే ముసలివారి కూడా వదలకుండా మానవ మృగాలు అఘాయిత్యాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలువరించడంలో విఫలం చెందాయని ఆమె అన్నారు. అదేవిధంగా దేశంలోని ఎంపీ,ఎమ్మెల్యేలు కూడా ఈ అగాయిత్యాలలో ఉండడం దురదృష్టకరమని అన్నారు, వీటన్నిటిని ప్రతిఘటించాలని ప్రతి మహిళ ఓ రుద్రమదేవిలా,ఓ చాకలి ఐలమ్మల,మల్లు స్వరాజ్యం లా ఉద్యమించాలని కార్యకర్తలకు ఆమె సూచన చేశారు. ప్రతి మహిళ ఈనెల 21న జరిగే బహిరంగ సభలో పాల్గొనవలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఏం. లక్ష్మి తోపాటు కాంతమ్మ, తాలూరి పద్మ,వెంకటమ్మ, సిఐటియు నాయకులు సుల్తానా, మరియా, పి. లక్ష్మి,సుజాత,కోటమ్మ, నీల, మీనాక్షి రాణి,మనీ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి ఎద్దుమృతి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా, టేకులపల్లి మండలం లోని స్టేషన్ తడికలపూడి గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగు పడిఎద్దు మృతి చెందిన సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన ధరంశోత్ సిరి తను పొలంలో పనిచేస్తూ సమీపంలో గల చెట్టుకు ఎద్దును కట్టేసినట్లు తెలిపారు. చెట్టుపై పిడుగు పడడంతో అక్కడే చెట్టుకి కట్టేసి ఉన్న ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వ్యవసాయ పాట్ల సమయంలో ఎద్దు చనిపోవడం వల్ల ఇంట్లో వారందరు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రైల్వే స్టేషన్లకు మహర్దశ

## ఖమ్మం 25.40 కోట్లు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)-** : తెలంగాణ రాష్ట్రంలోని ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వేశాఖ చేపడు తోంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్"కింద రైల్వే ప్రయాణీ కులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38 రైల్వే స్టేషన్‌లను ఏకంగా రూ.18 30.4 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతోంది. ఇందులో భాగంగా శాటిలైట్ టెర్మినల్ గా అభివృద్ధి చెందుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్‌తో సహా సికింద్రా బాద్, ఇతర రైల్వే స్టేషన్‌లు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ గత ఏడాది ఆగస్టు, ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థా పన చేయడంతో ఈ పథకానికి సంబంధించిన పనులు జోరందుకున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల్లో ప్రధానమైన అభివృద్ధి పనులతో పాటు, ప్రస్తుతం భాగ్యనగరంలోని ఇతర రైలు టెర్మినల్స్ లో కూడా రద్దీని తగ్గించడానికి చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధిని చేపట్టబడింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలస్టేషన్ భవనాల అభివృద్ధి పునరాభివృద్ధి.చక్కగా డిజైన్ చేయబడిన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు చేస్తున్నారు --- దక్షిణ మధ్య రైల్వే తెలంగాణ కేటాయించిన నిధులు సికింద్రాబాద్ 700.00 కోట్లు. హైదరాబాద్ 309.00 కోట్లు. ఆదిలాబాద్ 17.80 కోట్లు. భద్రాచలం రోడ్ 24.40 కోట్లు. హఫీజ్పేట 26.60 కోట్లు. హైటెక్ సిటీ 26.60 కోట్లు.హుప్పుగూడ 26.81 కోట్లు 8 జనగాం 24.50 కోట్లు. కామారెడ్డి 39.90 కోట్లు. కరీంనగర్ 26.60 కోట్లు. కాజీపేట జంక్షన్ 24.45 కోట్లు. ఖమ్మం 25.40 కోట్లు. మధిర 25.40 కోట్లు. మహబూబ్ నగర్ 39.87 కోట్లు. మహబూబాబాద్ 39.72 కోట్లు. మలక్ పేట 36.44 కోట్లు. మల్కాజిగిరి 27.61 కోట్లు. నిజామాబాద్ 53.30 కోట్లు. రామగుండం 26.49 కోట్లు. తాండూరు 24.40 కోట్లు. యాదాద్రి 24.45 కోట్లు. జహీరాబాద్ 24.35 కోట్లు. బాసర్ 11.33 కోట్లు. బేగంపేట 22.57 కోట్లు. గద్వాల్ 9.49 కోట్లు. జడ్చర్ల 10.94 కోట్లు. మంచిర్యాల్ 26.49 కోట్లు.మెదక్ 15.31 కోట్లు. మేడ్చల్ 8.37 కోట్లు.మిర్యాలగూడ 09.50 కోట్లు. నల్గొండ 09.50 కోట్లు.పెద్దపల్లి 26.49 కోట్లు.షాద్‌నగర్ 9.59 కోట్లు. ఉమ్దానగర్ 12.37 కోట్లు. వికారాబాద్ 24.35 కోట్లు. వరంగల్ 25.41 కోట్లు.యాకుత్పురా 8.53 కోట్లు. శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ 6.07 కోట్లు. మొత్తం స్టేషన్లు: 38 స్టేషన్లు మొత్తం ఖర్చు: రూ. 1830.4 కోట్లు.

# ఇన్సూరెన్స్‌ను చెల్లించండి

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ కు చెందిన కిషోర్ కన్స్ట్రక్షన్ ప్రోపరైటర్ కిషోర్‌కు చెందిన టిప్పరకు జరిగిన ఆక్సిడెంట్‌లో వాహనానికి జరిగిన నష్టానికి చోళా జనరల్ ఇన్సూరెన్స్ కంపెని వారు పిర్యాదికి ఇన్సూరెన్స్ కింద రూ. 1,37,000/- లతో పాటు నష్టపరిహారం కింద రూ 10,000/- మరియు ఖర్చుల కింద రూ 10,000/-లను చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు ఏ. మాధవీలత తీర్పునిచ్చారు. కేసు వివరాలు కిషోర్ కన్స్ట్రక్షన్ ప్రోపరైటర్ వి. కిషోర్ పాల్వంచలో నవ లిమిటెడ్ కంపెనీ లో తనకు గల టిప్పర్ ను ట్రాన్స్ పోర్ట్ కొరకు ఉపయోగించినారు. తన టిప్పరికు 16-11-2022చోళా ఇన్సూరెన్స్ ను తీసుకున్నాడు. తర్వాత ఆ టిప్పర్ 27-9-2023 న ఆక్సిడెంట్ కు గురి అయింది.ఆ విషయాన్ని చోళ ఇన్సూరెన్స్ కు తెలియజేసినప్పటికి వారు పట్టించుకోక పోవడంతో పిర్యాదిదారుడు తన న్యాయవాది మువ్వా నాగేశ్వరరావు ద్వార ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ను ఆశ్రయించాడు. ఇట్టి కేసు ను పరిశీలించిన ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ పై విధంగా తీర్పునిచ్చారు.

